విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 21, జూలై 2023

బీజేపీతో టిడిపి, జనసేన కలిసి పోటీచేస్తే మునిగిపోయే నావ

- బీజేపీతో సావాసం తాడు బొంగరం లా ఉంటుంది
- మూడు పార్టీలు కలిస్తే జగన్ నెత్తిపై పాలు పోసినట్లే
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్

విశాలాంధ్ర-గుంతకల్లు : జనసేన పవన్ కళ్యాణ్ మునిగిపోయేది కాదని టిడిపిని కూడా ముంచేటట్లే ఉందని బీజేపీతో టిడిపి కలిసి ఎన్నికల్లో పోటీ చేస్తే జగన్ నెత్తిపై పాలు పోసినట్లేని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్ అన్నారు. గురువారం పామిడి మండలంలో సిపిఐ నియోజవర్గం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథులు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పవన్ కళ్యాణ్ అతను మునిగిపోయేది కాదని టిడిపిని కూడా ముంచేటట్లు ఉందని అన్నారు. బిజెపితో కలిసి రాబోయే ఎన్నికల్లో టిడిపి, జనసేన కలిసి పోటీ చేస్తామంటున్నారు. ఇప్పటికే బిజెపికి రాష్ట్రంలో వ్యతిరేకంగా ఉందని బిజెపి మునిగిపోయే పడవని అన్నారు. అటువంటి బిజెపితో టిడిపిని కలిపి ఆయన కూడా పోటి చేయాలనుకుంటున్నారు.ఈ రకంగా మూడు పార్టీలు కలిస్తే జగన్ నెత్తి పైన పాలు పోసినట్లే అని అన్నారు. పవన్ కళ్యాణ్ కి బిజెపితో బంధం ఉందని ఆయన ఎలా ఆయినా చేసుకోవచ్చు.అయితే మళ్లీ టిడిపిని కలిపి ఆయన పరోక్షంగా వైసీపీకి ఉపయోగపడుతున్నారన్నారు. దానికి ఆయన ఢిల్లీలో ఇచ్చిన స్టేట్మెంట్ లో బిజెపి ,జనసేన ,టిడిపి కలిసి పోటీ చేస్తున్నామని వాక్యాలను తీవ్రంగా తప్పుబడుతున్నామన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజా వ్యతిరేకమైన వైసీపీ ప్రభుత్వాన్ని దించాలంటే ఎట్టి పరిస్థితుల్లో బిజెపి ప్రత్యక్షంగా పరోక్షంగా ఎన్నికల అవగాహన పడమరకలు ఉండకూడదన్నారు. అలాంటప్పుడు బిజెపి నే గద్దె నుంచి దింపాలని భారతదేశంలో ఉన్న సెక్యులర్ పార్టీలన్నీ బెంగళూరులో 26 పార్టీలు కలిసి సమావేశం పెట్టుకోవడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో ముఖ్య ఉద్దేశం మోడీ ప్రజా వ్యతిరేక విధానాలని, మతోన్మాద విధానాలని, కార్పొరేట్ విధానాలని ,అధికారం నుంచి మోడీని దించాలని చర్చించారు.దక్షిణాదిలో పూర్తిగా వ్యతిరేకంలో ఎక్కువగా ఉందన్నారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్లో కూడా ప్రజా వ్యతిరేకత ఎక్కువగా ఉందని విభజన హామీలు జరపలేదు, ప్రత్యేక హెూదా పోలవరం నిర్మాణానికి నిధులు ఇవ్వలేదు, రెవెన్యూ లోటు బడ్జెట్ ఇవ్వలేదు, రైల్వే జోన్ ఇవ్వలేదని, రాష్ట్రంలో ఐదు కోట్ల జనాలు తీవ్రమైన బిజెపి పై వ్యతిరేకత ఉందన్నారు. అలాంటప్పుడు బిజెపిలో ఎవరు కలిసి నా మునిగిపోవడమే అని అన్నారు. దానికనే బిజెపిని దూరంగా పెట్టి ఎన్నికలలో పోటీ చేస్తేనే ఎవరైనా గట్టెక్కేదని అన్నారు. పవన్ కళ్యాణ్ ఎన్డీఏలో ఉన్నాను అని అంటున్నారు. ఆయన నిజంగా 2019 నుంచి ఎన్డిఏ లో ఉన్నప్పటికీ ఏరోజైనా బిజెపి అభ్యర్థులకు సపోర్ట్ చేశాడని ప్రశ్నించారు. బిజెపి, టిడిపి, జనసేన కలిసి జగన్ నీ ఓడిస్తామని అంటున్నారు. అది మంచి సంకేతం కాదని అది జగన్కే మంచి జరుగుతుంది అన్నారు. కానీ ప్రతిపక్షాలకు ఎటువంటి ఫలితం ఉండదని తెలిపారు. బిజెపికి, వైసీపీకి వ్యతిరేకంగా ఆంధ్రలో ఫ్రెంట్ గా ఏర్పాటు చేస్తున్నామని అది టిడిపి ఆలోచన చేయాలని జాగ్రత్త పడాలని తెలిపారు. బిజెపితో కలిసి ప్రయాణిస్తే తాడు బొంగరం లా ఉంటుందన్నారు. ఈ సమావేశంలో సిపిఐ నియోజవర్గం కార్యదర్శి వీరభద్ర స్వామి సిపిఐ పట్టణ కార్యదర్శి గోపీనాథ్, సిపిఐ మండల కార్యదర్శి రాము రాయల్, పామిడి మండల కార్యదర్శి నాగరాజు, రహీం, సిపిఐ గుంతకల్లు నాయకులు దేవేంద్ర ,సురేష్ ,మల్లయ్య, ఉమ్మర్ భాష ,గురు స్వామి, భాస్కర్ ,గుత్తి రామదాసు, రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలను నిలువు దోపిడీ చేస్తున్న జనరల్ స్టోర్స్ నిర్వాహకులు

విశాలాంధ్ర-శింగనమల: జనరల్ స్టోర్స్ నిర్వాహకుల అక్రమాలు అంతా ఇంతా కాదయా! అన్న చందంగా తయారయింది శింగనమల మండలంలో జనరల్ స్టోర్ లలో ధరల పట్టికలు లేకుండా వారికిఇష్టం వచ్చినట్లు అధిక ధరలతో ప్రజలను నిలువు దోపిడీ చేస్తున్నారని, ఏ అంగట్లో చూసినా ధరల పట్టికలు కనిపించవని, దుకాణదారులు చెప్పిన ధరలకే కొనాల్సిందేనని, ఏ దుఖాణాల్లో చూసిన సరైన తూకాలు ఉండవని,తూకాల్లో కూడా మోసాలు జరుగుతున్నాయని,ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు కన్నెత్తి కూడా చూడకపోవడం శోచనీయమని, మండల వ్యాప్తంగా ఏ ఒక్కరి పైన సంబంధిత అధికారులు చర్యలు తీసుకోకపోవడం చూస్తుంటే ఎవరి వాటాలు వారికి పోతున్నట్లుప్రజల్లో అనుమానం కలుగుతుందని, ప్రస్తుత

పరిస్థితుల్లో పెరిగిన ధరలను దృష్టిలో పెట్టుకొని అధికారులు చొరవ తీసుకొని న్యాయం చేయాలని ప్రజలు కోరుతున్నారు. రోజువారి కూలీకిపోతే 200 రూపాయలు మాత్రమే వస్తుందని, రోజు కష్టపడితే వచ్చే కూలికి ఒక కేజీ బ్యాల్లు కూడా రావని, అందులో జనరల్ స్టోర్స్ నిర్వాహకుల దోపిడీలు కూడా అధికమయ్యాయని, వెంటనే అధికారులు వారిపై చొరవ తీసుకొని ధరల పట్టికను ఏర్పాటుచేసి తూకాల్లో జరుగు మోసాలనునియంత్రించాలని ప్రజలు కోరుతున్నారు.

డిగ్రీ మూడవ సెమిస్టర్ ఫలితాలు విడుదల

విశాలాంధ్ర - జెఎన్టియుఏ : శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం అనుబంధ డిగ్రీ మూడవ సెమిస్టర్ ఫలితాలను వైస్ ఛాన్సలర్ ఆచార్య రామకృష్ణారెడ్డి గురువారం విడుదల చేశారు. 12590 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 5405 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. పరీక్ష ఫలితాలను వెబ్సైట్లో అందుబాటులో ఉంచామన్నారు.

గడప గడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర - ఉరవకొండ : ఉరవకొండ మండలం కౌకుంట్ల గ్రామంలో 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి, అధికారులు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు.ఏమైనా సమస్యలు తమ దృష్టికి వస్తే అక్కడికక్కడే పరిష్కరించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలతో జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, సచివాలయ సిబ్బంది, వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆంగ్ల వ్యాకరణ రచయితగా నిట్టూరు కార్తీక్

విశాలాంధ్ర-యాడికి: మండల కేంద్రానికి చెందిన నిట్టూరు కార్తీక్

ఎస్ఎస్ఆర్ వారి ఆంగ్ల వ్యాకరణ పుస్తక రచయితగా అందరి ప్రశంసలు అందుకున్నాడు. కార్తీక్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లో డీఎస్సీ నోటిఫికేషన్ లో ఎస్ ఎస్ ఆర్ పబ్లికేషన్స్ వారి ఇంగ్లీష్ డిఎస్సి టైటిల్ విడుదల చేయడం జరిగిందని, గత ఏడాది జరిగిన టెట్ పరీక్షలకు ఎస్ ఎస్ ఆర్ టెట్ మెటీరియల్ అభ్యర్థులకు మంచి మార్పులు సాధించిపెట్టిందని, నేను టెట్ పుస్తకం రాసి రచయితల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నందుకు సంతోషంగా ఉందని, ప్రస్తుతం ప్రభుత్వ ఉపాధ్యాయునిగా పనిచేస్తున్నట్లు తెలిపారు, డీఎస్సీ సిలబస్ విడుదల కాగానే ఈ బుక్ మార్కెట్లోకి వస్తుందని తెలిపారు.

విద్యార్థులు రాజకీయాల్లోకి రావాలి

విశాలాంధ్ర-తాడిపత్రి: నా జీవితంలో మరిచిపోలేని రోజు అని

30వ వార్డు కౌన్సిలర్ కొత్తపల్లి మల్లికార్జున తన మనసులోని మాటను గురువారం ఒక ప్రకటనలో చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొన్న మా కళాశాలలో నూతన భవన ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ గవర్నర్ అబ్దుల్ నజీర్ తో 30 సెకండ్లు మాట్లాడడానికి అవకాశం రావడం చాలా సంతోషంగా ఉంది. ఎందుకంటే వేల మంది విద్యార్థులలో నా ఒక్కడికే మాట్లాడడానికి అవకాశం రావడానికి గల కారణం ఒకే ఒక్క మాట సార్ నేను లా విద్యార్థిని, తాడిపత్రి మున్సిపల్ కౌన్సిలర్ ను అని ఒకే ఒక్క మాట అన్నాను. నాతో మాట్లాడి నీలాంటి చదువుకున్న వాళ్లే రాజకీయాల్లోకి రావాలని చెప్పి నాతో ఫోటో తీసుకో న్నారు. అది కేవలం నేనంటే ఒక గుర్తింపుగా విద్యార్థి కాకుండా ఒక ప్రజా ప్రతినిధిగా తాడిపత్రి మున్సిపల్ కౌన్సిలర్ గా ఉండడమే ఇంతటి అవకాశం వచ్చింది. ఇలాంటి అవకాశం రావడానికి గల కారణం గౌరవనీయులు జేసీ. ప్రభాకర్ రెడ్డి ఆయన కేవలం నన్ను ఒక కౌన్సిలర్ గా గుర్తించ బట్టే ఈరోజు గవర్నర్ వద్ద గుర్తింపబడ్డాను. ఇంతటి అవకాశం గుర్తింపు ఇచ్చిన జేసీ ప్రభాకర్ రెడ్డికి జీవితాంతం రుణపడి ఉంటాను.

జగనన్న సురక్ష తో సేవలు వేగవంతం

విశాలాంధ్ర-శెట్టూరు: అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించే లక్ష్యంతో గ్రామ,వార్డు సచివాలయాల వద్ద జగనన్న సురక్ష పేరుతో ప్రత్యేక క్యాంపులు నిర్వహించనున్నామని జడ్పిటిసి మంజునాథ్, ఎంపీడీవో మైథిలి తెలిపారు. గురువారం మండల పరిధిలో ములకలేడు గ్రామ సచివాలయం వద్ద జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు సమావేశంలో వారు మాట్లాడుతూ అర్హత ఉన్నా కూడా ప్రభుత్వ పథకాలకు దూరంగా ఉన్న వారిని గుర్తించి ఈ సురక్ష క్యాంపుల్లో ఎలాంటి ఫీజులు వసూలు చేయకుండానే అర్హులకు సర్టిఫికెట్లు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో విస్తరణ అధికారి రఘురామారావు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఉషశ్రీ, సర్పంచ్ లక్ష్మి నాగరాజు, ఎంపీటీసీ జీఎల్ లింగప్ప, కో ఆప్షన్ నెంబర్ మన్సూర్ మండల కన్వీనర్ శివన్న యాదవ్, పంచాయతీ కార్యదర్శి రామాంజనేయులు, వీరేంద్ర, వైసిపి నాయకులు రామాంజనేయులు, శ్రీనివాసులు సంధ్యారాణి, కిష్టప్ప బాబు, చిరంజీవి బాలాజీ గ్రామ వాలంటీర్లు ప్రజలు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న ఆ నలుగురు సేవా సమితి

విశాలాంధ్ర-గుంతకల్లు : పట్టణంలోని సత్యనారాయణ పేటలో

నివాసం ఉండే సూరి అనే వ్యక్తి అనారోగ్యం కారణంగా ప్రభుత్వ ఆసుపత్రిలో గురువారం చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడికి ఎవరూ లేకపోవడంతో రెండో పట్టణ పోలీసులు 'ఆ నలుగురు సేవాసమితి' సభ్యులకు సమాచారంఇూ ఇచ్చారు. ఆ నలుగురు సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మంజుల వెంకటేష్ సూరి భౌతికకాయానికి హిందూ స్మశానవాటికలో అంతిమ సంస్కారం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు.

రైతులను నిలువునా మోసం చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు

- ఇన్సూరెన్స్ పేరుతో అన్నదాతల నడ్డి విరిచిన వైసీపీ ప్రభుత్వం
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జగదీష్

విశాలాంధ్ర - అనంతపురం అర్బన్ : సీపీఐ అనుబంధం ఏపీ రైతు సంఘం జిల్లా సమితి ఆధ్వర్యంలో గురువారం జిల్లా స్థాయి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. రైతు సంఘం జిల్లా ప్రధాన చిన్నప్ప యాదవ్ అధ్యక్షతన జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ నీలం రాజశేఖర రెడ్డి భవన్ లో జరిగిన ఈ కార్యక్రమానికి జగదీష్ తోపాటు ఆపార్టీ జిల్లా కార్యదర్శి జాఫర్, సహాయ కార్యదర్శి నారాయణ స్వామి, కౌలు రైతుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కాటమయ్య,రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లికార్జున.సిపిఎం జిల్లా నాయకుడు శివారెడ్డి,టిడిపి జిల్లా నాయకుడు పోడరాళ్ల రవీంద్ర,కాంగ్రెస్ జిల్లా నాయకుడు కృష్ణ,గిరిజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రామాంజనేయులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు, రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జగదీష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇన్సూరెన్స్ ప్రీమియం పేరుతో రైతులను నట్టేట ముంచిందని ఘాటుగా వ్యాఖ్యానించారు. అనంతపురం జిల్లా రైతులు వేరుశనగ పంట ఎక్కువగా పండించే వారని అయితే వైసిపి ప్రభుత్వం నాలుగు సంవత్సరాలుగా వేరుశనగ పంటకు ఇన్సూరెన్స్ ఇవ్వలేదని విరుచుకు పడ్డారు. రైతులను అన్ని విధాల ఆదుకుంటామని మాయ మాటలు చెప్పిన వైసీపి ప్రభుత్వం మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. సీఎం సొంత జిల్లా కడపలో మాత్రమే చీనీ పంటకు ఇన్సూరెన్స్ చేయించడం ఎంతవరకు సమంజసమని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.జగన్ ప్రభుత్వం అంబానీ,ఆదాని,గుజరాతీలకు మాత్రమే ఆర్థిక సేవ చేస్తోందని ఏకరువు పెట్టారు.చిత్తూరు జిల్లాలో విజయా డైరీ ని అముల్ డైరీ పేరుతో వారికి అప్పగించడమే ఇందుకు నిదర్శనమని తూర్పారబట్టారు. వైసీపీ ప్రభుత్వం అన్నదాతలను ఏమాత్రం పట్టించుకోవడం లేదని రైతు భరోసా కేంద్రాలన్ని నిరుపయోగంగా మారాయన్నారు.రాష్ట్రంలో అధిక వర్షాలతో రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.రైతుల ప్రయోజనాలు కాపాడడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయన్నారు. ప్రకృతి వైపరీత్యాలతో ప్రతి యేటా రైతులు నష్టపోవడం జరుగుతోందని విచారం వ్యక్తం చేశారు. రైతులకు దక్కాల్సిన పంటల బీమా, పంట నష్టపరిహారం అందడం లేదని అనేక మంది రైతులకు అన్యాయం జరుగు తొందన్నారు.రైతులకు పంటల బీమా ప్రీమియం లో కూడా అవకతవకలకు జరుగుతున్నాయని ఇన్స్యూరెన్స్ కంపెనీలకు ప్రీమియంలు చెల్లించకుండా కోట్ల రూపాయలు పాలకులే వెనకేసుకుంటున్నారని నిప్పులు చెరిగారు. ఉచిత పంటల బీమా అనే పథకం పూర్తిగా అసంబద్ధంగా ఉందన్నారు.పంటల బీమా పంట నష్టపరిహారం అంశాల్లో సమూల మార్పులు తీసుకు రావాలని సూచించారు.ధరల స్థిరికరణనిధి 3 వేల కోట్ల రూపాయలు ఏర్పాటు చేస్తామన్న ప్రభుత్వం తనహామీని నిలబెట్టుకోవాలన్నారు.తెలంగాణ ప్రభుత్వ తరహాలో ప్రతి రైతుకు ఎకరాకు పదివేల రూపాయలు సాగు సాయం పెట్టుబడి కింద అందించాలన్నారు.రెండు ఎకరాల వరకు సాగు చేస్తున్న ప్రతి రైతుకు 20వేల రూపాయల వరకు పెట్టుబడి సాయం అందించాలన్నారు.రెండు ఎకరాల పైబడిన వారందరికీ ప్రతి ఎకరాకు 10,000 రూపాయలు సాయం అందించాలన్నారు.డాక్టర్ స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు మేరకు(సి2ం50) అమలు చేయాలని, రైతులు కౌలు రైతులకు అన్ని రకాల పంట రుణాలను 2లక్షల రూపాయల వరకు మాఫీ చేయాలని డిమాండ్ చేశారు.కేరళ తరహా రుణ ఉపశమన చట్టం తీసుకు రావాలని,పెరుగుతున్న వ్యవసాయ ఉత్పత్తి ఖర్చును దృష్టిలో ఉంచుకుని అన్ని రకాల విత్తనాలు ఎరువులు పురుగుమందులు ఉపకరణాలు 90 శాతం సబ్సిడీతో ఇవ్వాలన్నారు.50 సంవత్సరాలు పైబడిన రైతు, కౌలు రైతులకు ప్రతినెల 10 వేల రూపాయలు పెన్షన్ అందించాలని, విద్యుత్ మోటార్లకు మీటర్లు బిగించాలనే ఆలోచన ఉపసంహరించుకొని ఉచిత విద్యుత్తును కొనసాగించాలని డిమాండ్ చేశారు.వ్యవసాయ పనులకు ఉపాధి హామీ పథకాన్ని అనుసంధానం చేయాలన్నారు.భూ యజమాని ప్రమేయం లేకుండా గుర్తింపు కార్డులు జారీ చేయాలని లేని పక్షంలో ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు టి నారాయణస్వామి,రామకృష్ణ ,రాజేష్ గౌడ్,జిల్లా రైతు సంఘం ఆర్గనైజ్ సెక్రెటరీ వన్నా రెడ్డి, రైతు సంఘం కౌన్సిల్ సభ్యులు బండి రామకృష్ణ ,నరసింహులు, నాగేష్ ,మనోహర, మధు యాదవ్ ,రాము ,కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, సనపరామకృష్ణ సిపిఐ నాయకులు శ్రీకాంత్ కృష్ణుడు, రాజు, బండివెంకటరాముడు,నరేంద్ర, రవీంద్ర, వెంకట, గోపాలు, జోసెఫ్ ,లలితమ్మ, జిల్లా రైతు సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆన్లైన్ బెట్టింగ్, లివింగ్, ఫ్రెండ్షిప్,యాప్స్ ను నిషేధించాలి

విశాలాంధ్ర బ్యూరో - అనంతపురం : ఆన్లైన్ లావాదేవీలు పెరిగిపోతున్న నేపథ్యంలో దీన్ని ఆసరాగా చేసుకుని కేటుగాళ్లు సైబర్ నేరాలకు పాలసాంకేతిక పరంగా ఆన్లైన్ యాప్స్ తో అమాయక ప్రజలను మోసం చేస్తున్నారని ఎఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్ విచారం వ్యక్తంచేశారు.బెట్టింగ్ యాప్స్ తో లక్షల మంది యువత క్రికెట్ రమ్మి ఇతర ఆటలకు బెట్టింగ్లు పెట్టి ఆర్థికంగా నష్టపోవడంతో పాటు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు.లివింగ్ యాప్ పేరుతో యువతను ప్రధానంగా ఆకర్షించి వీడియో కాల్స్ లో రికార్డ్ చేసుకుని బ్లాక్ మెయిల్ చేస్తూ ఘరానా మోసగాళ్లు లక్షల రూపాయలు ఆర్థిక దోపిడికి పాల్పడుతున్నారని అసహనం వ్యక్తం చేశారు. ఫ్రెండ్షిప్ పరిచయాలను ఆర్థికంగా ఉపయోగించుకుంటూ డబ్బు ఇవ్వని పక్షంలో అశ్లీలతో కూడిన మార్ఫింగ్ ఫోటోలు పంపుతామని బ్లాక్మెయిల్ చేస్తూ ఆర్థిక దోపిడికి పాల్పడుతున్నారని ఆరోపించారు. ఆన్లైన్ లింకులతో అనేక మంది ఆర్థికంగా నష్టపోయి ఆత్మహత్యలకు పాల్పడంతో పాటు మరికొంత మంది ఎవరికీ చెప్పుకోలేక తీవ్ర మానసిక ఇబ్బందులు పడుతున్నారన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఆ యాప్లను నిషేధించడంతోపాటు ప్రజల్లో యాప్ ల వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్ గౌతమికి వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి రాకెట్ల రాము రాప్తాడు నియోజకవర్గం కార్యదర్శి దనుజయ జిల్లా నాయకులు దేవేంద్ర పాల్గొన్నారు..

గొర్రె పిల్ల రెండు తలలుతో జననం

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: బొమ్మనహల్ మండలం బొలనగుడ్డం

గ్రామంలో రెండు తలలు, నాలుగు కళ్లతో ఓ గొర్రెపిల్ల గురువారం పుట్టింది. గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన గుండ్రమ్మ గారి తిమ్మప్ప కు చెందిన గొర్రె మందలో రెండు తలలు, నాలుగు కాళ్లతో గొర్రె పిల్ల జన్మనిచ్చింది. స్థానికులు ఆసక్తిగా తిలకించి ఆశ్చర్య వ్యక్తం చేశారు. ఈ వింత ఘటన చూసి గ్రామస్తులు కంగుతింటున్నారు. ఈ వింత గొర్రె పిల్లను చూడడానికి చుట్టు పక్కల గ్రామాల ప్రజలు భారీగా కదిలి వస్తున్నారు. ఇప్పుడు మనం ఉంటున్నది కలికాలం ఇలాంటి వింతలే జరుగుతాయి. అయినా ఇదంతా ఎప్పుడో బ్రహ్మంగారు తన కాలజ్ఞానంలో చెప్పారంటూ ప్రజలు అంటున్నారు.

వైయస్సార్ విగ్రహ ఏర్పాట్లు విరమించుకోవాలి

విశాలాంధ్ర - జెఎన్టియుఏ: ఎస్కే విశ్వవిద్యాలయంలో డాక్టర్

వైఎస్ఆర్ విగ్రహ ఏర్పాట్లు విరమించుకోవాలని జిల్లా అధ్యక్షుడు కుల్లాయి స్వామి, ఏఐ ఎస్ ఏ రాష్ట్ర అధ్యక్షుడు వేమన పేర్కొన్నారు. అనంతరం అధ్యక్షుడు మాట్లాడుతూ.. చదువుల తల్లి నీడలో రాజకీయ నేతలు విగ్రహాలు ఏర్పాటు చేస్తూ పోతే విద్యార్థులలో విద్వేశం, రాజకీయ పార్టీలు కేంద్రంగా మారి పరిస్థితి నెలకొంటుందని అన్నారు. వీసి రామకృష్ణారెడ్డి వైయస్ విగ్రహ ఏర్పాటు చేయాలని తీర్మానం చేసి సర్క్యులర్ జారీ చేయడం జరిగిందని మండిపడ్డారు. సావిత్రిబాయి పూలే విగ్రహం పెట్టడంలో ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు హనుమంతు, రజిని ,ఉమా మహేష్, విష్ణు, ప్రకాష్ పాల్గొన్నారు.

ఓటరు జాబితా తయారీకి క్షేత్రస్థాయి పరిశీలన

విశాలాంధ్ర-రాప్తాడు: వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఖచ్చితమైన ఓటరు జాబితా తయారు చేసేందుకు క్షేత్రస్థాయిలో నేటి నుండి వచ్చే నెల 21వ తేదీ వరకు ప్రతి ఇంటి వద్దకు వెళ్లి ఓటర్ల వివరాలు సేకరించే విధంగా బీఎల్ఓలను నియమిస్తామని రాప్తాడు నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి, డీఆర్డీఏ పీడీ నరసింహారెడ్డి తెలిపారు. రాప్తాడు తహశీల్దార్ కార్యాలయంలో వైసీపీ, టీడీపీ, కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం, బీజేపీ నాయకులతో సమావేశం నిర్వహించగా వారు అడిగిన ప్రశ్నలకు ఈఆర్ఓ సమాధానమిచ్చారు. బిఎల్ఓలు తమకు కేటాయించిన ప్రాంతంపై పూర్తిస్థాయి అవగాహన ఉండేలా ఇప్పటికే చర్యలు తీసుకున్నామన్నారు. పారదర్శకమైన ఎన్నికల జాబితా తయారు చేయడానికి, ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులలో తప్పిదాలకు తావు లేకుండా ప్రక్రియను పూర్తి చేసేందుకు రాజకీయ పార్టీలు పూర్తి సహకారం అందించాలన్నారు. ఒక బూతులో 1500ఓటర్లు ఉంటే రెండుగా విభజిస్తామన్నారు.చనిపోయిన ఓటర్ల విషయంలో మరణ ధ్రువీకరణ పత్రం లేదా కుటుంబ సభ్యుల ద్వారా వాకబు చేసిన తర్వాతే ఓటరు జాబితా నుండి వివరాలను తొలగిస్తామన్నారు. అలాగే

అనాథలు, ఒంటరి, కూలి కోసం వలసలు వెళ్లే వారి వివరాలను కూడా సేకరించి వారి స్థిర చిరునామా ఆధారంగా ఓటరుగా నమోదు చేస్తామన్నారు. 18ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదుతోపాటు ఓటరుగా ఉన్న ప్రతి ఒక్కరి ఫోటో, వివరాలు సరిగా ఉండేలా చూస్తామన్నారు. ప్రధానంగా ఇంటి డోర్ నెంబరు, ఓటరు పేరు ,వయస్సు, లింగం, వలసలు వెళ్లిన వారి వివరాలు చనిపోయిన వారి వివరాలు తగిన ఫారంలో నమోదు చేయించాలన్నారు. అలాగే ముఖ్యమైన అంశాలను బిఎల్ఓలు ప్రత్యేక రిజిస్టర్ లో నమోదు చేసేందుకు రిజిస్టర్లు అందుబాటులోకి తెచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఆర్ఓలు, సిబ్బంది పాల్గొన్నారు.

డాక్టరేట్ పట్టా పొందిన అధ్యాపకులకు అభినందన

విశాలాంధ్ర-గుంతకల్లు : ఇటివల శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం వారు నిర్వహించిన స్నాతకోత్సవంలో స్థానిక శ్రీ శంకరానందగిరి స్వామి డిగ్రీ కళాశాలకు చెందిన ఇంగ్లీష్ విభాగం అధ్యాపకులుగా పనిచేస్తున్న కె. వెంకటేశ్వర్లు మరియు వాణిజ్య శాస్త్ర విభాగంలో అధ్యాపకులుగా పనిచేస్తున్న సుభాషిని డాక్టరేట్ పట్టా స్వీకరించిన సందర్భంగా గురువారం వారికి కళాశాలలో అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు .కె .వెంకటేశ్వర్లు ప్రొఫెసర్ రమాదేవి పర్యవేక్షణలో ఏ క్రిటికల్ స్టడీ ఆఫ్ నావెల్స్ ఆఫ్ గేమ్స్ గురి " అనే అంశంపై అతడు చేసిన పరిశోధనకు శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం అందజేసిన పీ.హెచ్ .డీ డాక్టరేట్ పట్టా ను శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ మాచిరెడ్డి రామకృష్ణారెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు .అదేవిధంగా వాణిజ్య శాస్త్రంలో ప్రొఫెసర్ ముత్యాల నాయుడు పర్యవేక్షణలో" కాంటెంట్ ఆఫ్ మోటివేషన్ అండ్ దేర్ ప్రాక్టీసెస్ ఇన్ ఏపీఎస్ఆర్టీసీ, ఆన్ ఎంపిరికల్ స్టడీ ఆఫ్ ఎంప్లాయి స్ ఇన్ రాయలసీమ రీజియన్ "అనే అంశంపై ఆమె చేసిన పరిశోధనకి పిహెచ్ డి డాక్టరేట్ పట్టా ను వైస్ ఛాన్సలర్ చేతుల మీదుగా అందుకున్నారు .ఈ సందర్భంగా కళాశాలలో డాక్టరేట్ పట్టాను పొందిన ఇరువురు అధ్యాపకులను ప్రిన్సిపాల్ పి .గోపాల్ మరియు,అధ్యాపకులు అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ పి .గోపాల్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం నూతన విద్యా విధానం లో భాగంగా పరిశోధన కూడా ఒక భాగం చేశారని ,దీనితో తమ కళాశాల అధ్యాపకులు పరిశోధనకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని ,తమ కళాశాలలో ఎక్కువ మంది అధ్యాపకులు డాక్టరేట్ పొందిన వారు ఉన్నారన్నారు. ఈ సందర్భంగా వారిరువురిని ప్రత్యేకంగా అభినందిస్తూ ,తమ కళాశాల అధ్యాపకులు డాక్టరేట్ పొందడం ఆనందంగా ఉందన్నారు .అధ్యాపకులు డాక్టర్ కే వెంకటేశ్వర్లు, డాక్టర్ సుభాషిని మాట్లాడుతూ.. తమ కళాశాలలో పనిచేస్తూ డాక్టరేట్ పట్టా ను పొందడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. తమకు సహకరించిన ప్రిన్సిపాల్ కు, అధ్యాపకులకు కళాశాల యాజమాన్యం వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు అధ్యాపకులు , ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి బసెట్టి క్రిష్టయ్య, అధ్యాపకులు వెంకటేశ్వర్లు ,సుభాషిని లను అభినందించారు.

ఫీజులు వడ్డీలు వసులపై చర్యలు చేపట్టాలి

విశాలాంధ్ర - జెఎన్టియుఏ: ప్రైవేట్ కార్పొరేట్ విద్యా

పాఠశాలలు ఫీజులు కట్టడం ఆలస్యమైతే వడ్డీ రూపంలో వసూలు చేస్తున్న పాఠశాలలపై చర్యలు చేపట్టాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు కుళాయి స్వామి, కార్యదర్శి చిరంజీవి పేర్కొన్నారు. గురువారం ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డీఈఓ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఇంటర్నేషనల్ స్కూల్, సీబీఎస్ఈ పేరుతో లక్షల్లో వసూలు చేస్తున్న.. ప్రభుత్వం నిబంధనలు గాలికి వదిలేస్తున్న పర్యవేక్షణ కరువైందన్నారు. పుట్టగొడుగుల పుట్టుకొస్తున్న పాఠశాలలో మౌలిక సదుపాయాలు, నిష్ణాతులైన అధ్యాపకులు , పరిశోధన కేంద్రాలు లేకపోయినా దోపిడీ చేస్తూ ఆర్థిక వనరుగా మారిందన్నారు. నగర ఆర్గనైజర్ ఉమామహేష్, వంశి ,ఆనంద్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 21, జూలై 2023

జగనన్న సురక్ష పథకం ద్వారా నాణ్యమైన సేవలు అందించాలి

విశాలాంధ్ర-రొళ్ల: జగనన్న సురక్ష పథకం ద్వారా నాణ్యమైన సేవలు ప్రతి ఒక్కరికి అందించాలని మడకశిర శాసనసభ్యులు డాక్టర్.ఎం.తిప్పేస్వామి పేర్కొన్నారు.మండల పరిధి లోని ఎం.రాయపురం గ్రామ సచివాలయం ఆవరణం లో గురువారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపె ట్టిన జగనన్న సురక్ష కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి కృషి చేస్తుందని, అందులో భాగంగానే ప్రజల ముగింటకే 11 రకాల సర్వీస్ లను అందించడానికి చర్యలు చేపట్టిందన్నారు.అనంతరం గ్రామసచివాలయంలో ధృవీకరణ పత్రాలను ఎమ్మెల్యే చేతులు మీదుగా లబ్ధిదారు లకు పంపిణీ చేశారు. మండల స్పెషల్ ఆఫీసర్ మురళి మోహన్ రావు, ఎంపీడీవో కల్లుమడి ఆజాద్, డిప్యూటీ తహసీల్దార్ భాగ్యలక్ష్మి, మండలవ్యవసాయ అధికారి రాజ్యలక్ష్మి, ఈఓఆర్డీ క్రిష్ణప్ప, పంచాయతీ కార్యదర్శి శ్రీనాథ్, వీఆర్వో నాగరాజు, మండల జేసిఎస్ కన్వీనర్ రంగనపల్లి నాగేంద్ర, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ అలుపనపల్లి శ్రీనివాస్,నాయకులు గోవిందప్ప,దేవదాస్,నరసింహారెడ్డి,ఏ.టిస్వామి, పాల్గొన్నారు.

విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు

▶విద్యార్థి అదృశ్యంపై ఆరా తీసిన సబ్ కలెక్టర్

▶జడ్పీ సమావేశంలో గురుకుల కన్వీనర్ తీరుపై ఆగ్రహం

విశాలాంధ్ర-లేపాక్షి: పాఠశాల నుండి విద్యార్థులు అదృశమవడం ఎక్కడ అడవి ప్రాంతాల్లో ప్రత్యక్షమవడం ఏంటని విద్యార్థుల భద్రతపై నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని పెనుగొండ సబ్ కలెక్టర్ కార్తీక్ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్, సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గత కొద్ది రోజుల క్రితం విద్యార్థి అదృశ్యం కావడంతో మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలను గురువారం మధ్యాహ్నం సబ్ కలెక్టర్ విచారణ చేపట్టారు. ప్రిన్సిపల్ ప్రసాద్ తో పాటు సిబ్బందిని పిలిచి విద్యార్థులు ఎలా బయటకు వెళ్తున్నారని ఆయన ఆరా తీశారు. రాత్రి వేళల్లో విద్యార్థుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎంత దూరం నుండి విద్య కోసం పాఠశాలకు వచ్చే విద్యార్థుల కష్టసుఖాలు తెలుసుకుని వారికి బాసటగా నిలవాలన్నారు. అర్ధరాత్రి సమయంలో విద్యార్థికి ఏదైనా జరిగి ఉంటే ఎవరిది బాధ్యత అని ఇలాంటి పునరావతం కాకుండా చూడాలని హెచ్చరించారు. కన్వీనర్ తీరుపై జడ్పీటిసి సభ్యుల ఆగ్రహం.. బుధవారం అనంతపురంలో జరిగిన జడ్పీ స్థాయి సంఘం సమావేశంలో పలువురు జడ్పీటిసి సభ్యులు సత్య సాయి జిల్లా గురుకుల కన్వీనర్ తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు లేని పిల్లలు, వికలాంగుల పిల్లలు, చదివించలేని పేదల పిల్లల కోసం గురుకులంలో సీట్లు అడిగితే సరైన సమాధానం చెప్పకుండా దురుసుగా మాట్లాడుతున్నారని. జిల్లా వ్యాప్తంగా ఆ కన్వీనర్ సీట్ల విషయంలో వ్యాపారాలు చేస్తున్నారని వారు మండి పడినట్టు సమాచారం. ప్రజా ప్రతినిధులుగా పేదలు మా ఇంటి వద్దకు వచ్చి చదువు విషయంలో సాయం చేయమంటే ఎలా చేయాలో మీరే చెప్పండి అంటూ ఆగ్రహించారు .అయితే సమావేశానికి కన్వీనర్ హాజరు కాకపోవడంతో సభ్యులు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ విషయంపై స్పందించిన జడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మ సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకునే విధంగా మాట్లాడతానని హామీ ఇవ్వడంతో సభ్యులు శాంతించినట్లు సమాచారం..

దేవాలయ భూమిని కాపాడండి

విశాలాంధ్ర - హిందూపురం : పట్టణంలోని సత్యనారాయణపేటలో ఉన్న అనంత పద్మనాభ స్వామి దేవాలయానికి చెందిన దేవాలయ భూమిని కాపాడాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. కొందరు అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకొని కోట్ల విలువైన దేవాలయ భూమిని కొల్లగొట్టాలని ప్రయత్నం చేస్తున్నారని, దేవాలయ భూమిని చదును చేస్తున్న జెసిబిలను సిపిఐ నాయకులు అడ్డుకున్నారు. సిపిఐ పార్టీ పట్టణ కార్యదర్శి కనిశెట్టిపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ దేవాలయ భూములు,స్మశాన భూములు,చెరువు భూములు, విపరీతంగా హిందూపురం నియోజకవర్గంలో కబ్జాకు గురవుతున్నట్లు కబ్జాదారుల నుండి భూములను రక్షించాలని డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని సిపిఐ నాయకులు ఎండోమెంట్ ఈవో గారికి ఫోన్లో తెలుపగా, తమకే ఉందని తమ పాత రికార్డులన్నీ స్థలంలోకి తేవడం జరిగిందన్నారు. సిపిఐ ఆధ్వర్యంలో నేడు పెద్ద ఎత్తున అనంత పద్మనాభ స్వామి దేవాలయ భూమిని కాపాడాలని ఆందోళన కార్యక్రమం చేపడుతునట్లు సిపిఐ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి ఇస్మాయిల్, సీనియర్ నాయకులు బాబు, ఫకృద్దీన్, జబీవుల్లా, రామాంజనప్ప పాల్గొన్నారు.

వాలంటీర్ల సేవలు అద్భుతం

విశాలాంధ్ర - చిలమత్తూరు : వాలంటరీ సేవలు అద్భుతంగా ఉన్నాయని ఎంపీపీ పురుషోత్తం రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో సంజీవరావుపల్లి సచివాలయంలో గురువారం జగనన్న సురక్ష కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఒక వాలంటరీ వ్యవస్థ అద్భుతంగా పనిచేస్తుందన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి పథకాన్ని వాలంటీర్లు ద్వారానే ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంధ్య రామకృష్ణారెడ్డి, రఘునాథ్ రెడ్డి, కంబాలపల్లి రంగారెడ్డి, సదాశివరెడ్డి, షాకీర్,తాహసిల్దార్ నాగరాజ్,ఎంపీడీవో రామకుమార్, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కుమార్తె కనిపించడం లేదని ఫిర్యాదు

విశాలాంధ్ర - కొత్తచెరువు : పుట్టపర్తి మండలం కంబాలపర్తి

గ్రామానికి చెందిన శ్రీనివాసులు తమ కుమార్తె ప్రియదర్శిని కనిపించటం లేదని కొత్తచెరువు పోలీస్ స్టేషన్ లో గురువారం ఫిర్యాదు చేశారు.కుమార్తె ప్రియదర్శిని అనంతపురంలోని వివేకానంద ప్రైవేటు కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్నదని, 19వ తేదీ ఉదయం 10 గంటల సమయంలో అనంతపురం వెళ్ళడానికి కొత్తచెరువు బస్టాండ్ కూడాల్లో ఉండగా తాను బుక్ స్టాల్ వద్దకు పుస్తకాలు తీసుకురావడానికి వెళ్ళగా తమ కుమార్తె కనిపించడం లేదని ఎస్సై లింగన్నకు ఫిర్యాదు చేశారు. దీనితో ఆయన కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఆయన తెలిపారు.

జగనన్న సురక్షని సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని 40 వార్డులలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని పట్టణ ప్రజలందరూ కూడా సద్వినియోగం చేసుకొని లబ్ధి పొందాలని ఆర్డిఓ తిప్పే నాయక్,మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 4వ తేదీ నుండి 24వ తేదీ వరకు ప్రకటించిన షెడ్యూల్ తేదీలలో ఈ జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించబడుతుందని తెలిపారు. సచివాలయ అధికారులు, సంబంధిత మున్సిపల్ అధికారులు, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ లు, కౌన్సిలర్లు అందరూ కూడా పాల్గొని ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేస్తారని తెలిపారు. ఈ జగనన్న సురక్ష కార్యక్రమంలో 11 రకాల సర్టిఫికెట్లను ఇవ్వడం జరుగుతుందని, ఇందులో కుల, నివాస ధ్రువీకరణ సర్టిఫికెట్, జనన ధ్రువీకరణ, మరణ ధ్రువీకరణ, కౌలు గుర్తింపు కార్డులు, న్యూట్రిషన్ ఫర్ ట్రాన్సాక్షన్, న్యూట్రిషన్ ఫర్ కరెక్షన్, కుటుంబ వివరాల్లో సభ్యుల పేర్లు తొలగింపు, వివాహ ధ్రువీకరణ, ఆదాయ ధ్రువీకరణ, ఫ్యామిలీ మెంబర్, ఆధార్ కార్డుతో ఫోన్ నెంబర్ లింకు, కొత్త రేషన్ కార్డు లేదా రేషన్ కార్డు విభజన గల సర్టిఫికెట్లను ఉచితంగా ఇవ్వబడును అని తెలిపారు. గత కొన్ని రోజులుగా వార్డు వాలంటీర్లు ఈ కార్యక్రమం పైన ఇంటింటికి తిరగడం జరిగిందని వారు తెలిపారు. ఇచ్చిన షెడ్యూల్ తేదీలలో ప్రజలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర - అగళి : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి

ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమంతో అర్హత ఉన్న లబ్ధిదారులందరికి సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని స్పెషల్ ఆఫీసర్ చంద్రశేఖర్ ,తాహసిల్దార్ జమానుల్లా ఖాన్ పేర్కొన్నారు. మండలపరిధిలోని హళ్లికేరా గ్రామ సచివాలయంలో సర్పంచ్ ముద్దరాజు అధ్యక్షతన గురువారం జగనన్న సురక్ష కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హత ఉన్న లబ్ధిదారులందరికీ సంక్షేమ పథకాలను అందించడం జరిగిందన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ఎలాంటి రుసుము లేకుండా ఆదాయ కుల జనన మరణ తదితర 11 రకాల సర్టిఫికెట్లను లబ్ధిదారులకు ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జమానుల్లా ఖాన్, ఎ ఓ శ్రీనివాస్ రావు, వ్యవసాధికారి రాజశేఖర్, ఈఓ ఆర్డీ పద్మ, ఎంపీటిసి మంజుల సతీష్, సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

క్షేత్రస్థాయిలో వ్యాక్సిన్ పిల్లలకు వేయాలి

విశాలాంధ్ర - ఎన్పికుంట : చిన్నపిల్లలకు క్రమం తప్పకుండా అందించే వ్యాక్సిన్ లను ప్రతివారం ఆరోగ్య సిబ్బంది క్షేత్రస్థాయిలోకి వెళ్లి వారి గ్రామాల్లోనే పిల్లలకు ఇచ్చే విధంగా చూడాలని సిపిఐ మండల కార్యదర్శి వంకమద్ది జి రమణ, సిపిఐ మండల రైతు సంఘం అధ్యక్షుడు ఎస్. రామ్మోహన్ లు గురువారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిణి ఎస్. ఆయేషా దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ప్రతి బుధవారం, ప్రతి శనివారం ఆయా గ్రామాల్లో వ్యాక్సిన్లను ఇచ్చే సమయంలో పిల్లలు ఉన్న ఇంటికి ఆరోగ్య సిబ్బంది వెళ్లి వ్యాక్సిన్లను అందించాలన్నారు. వైద్య సిబ్బంది సచివాలయంలో ఉండి అక్కడికి పిలిపించుకుని పిల్లలకు వ్యాక్సిన్లను అందిస్తున్నారని ఆరోపణలు రావడంతో ఈ విషయంపై సిపిఐ నాయకులు మండల వైద్యాధికారి దృష్టికి తీసుకెళ్లగా, ఇకమీదట పిల్లలు ఉన్న ఇంటికి వైద్య సిబ్బంది వెళ్లి వ్యాక్సిన్ ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా వైద్య అధికారి వివరించారు. అదేవిధంగా డెంగ్యూ మాసోత్సవాల లో ప్రతి ఇంటికి వైద్య సిబ్బంది వెళ్లి సర్వే చేయాల్సి ఉన్న సంబంధిత సిబ్బంది ఎక్కడా కూడా సక్రమంగా సర్వే చేసినట్లు లేదని, వాలంటీర్ల దగ్గర కూర్చొని వారి దగ్గర ఉన్న ఆధార్ కార్డులను తీసుకొని తూతూ మంత్రంగా సర్వేలు చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి, విష జ్వరాలు ప్రబలకుండా ఉండేందుకు ప్రతి ఇంటికి వెళ్లి విషజ్వరాలపై వైద్య సిబ్బంది అవగాహన కల్పించడం వలన వ్యాధులు ప్రబలకుండా ఉంటాయని ఈ సందర్భంగా వారు వైద్యాధికారి కి వివరించారు. గ్రామాల్లో వైద్య సిబ్బంది నిర్వహించే ప్రతి కార్యక్రమాన్ని ప్రజలకు అవగాహన కల్పిస్తూ వైద్య సేవలు పొందే విధంగా వారికి చైతన్యం కల్పించాల్సిన బాధ్యత వైద్య సిబ్బందిపై ఉందని తెలిపారు. సర్వేలు సక్రమంగా జరిగే విధంగా చర్యలు తీసుకుంటామని, అదేవిధంగా పిల్లలకు అందించే వ్యాక్సిన్ లను క్షేత్రస్థాయిలో వైద్య సిబ్బంది వెళ్లే విధంగా చూస్తామని మండల వైద్యాధికారిణి ఎస్ ఆయేషా వివరించారు.

అవినాష్ గుప్తాను కఠినంగా శిక్షించాలి

విశాలాంధ్ర-ధర్మవరం: గత కొన్ని రోజుల కిందట ధర్మవరం వ్యాపారస్తులపై దాడి చేసిన విజయవాడ ఆలయ సిల్క్స్ అధినేత అవినాష్ తో పాటు పలువురులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ధర్మవరం పట్టుచీరలు పట్టుచీరల తయారీ వ్యాపారస్తులు చేనేత నాయకులు, సిల్క్ హౌస్ వారు గురువారం ఉదయం విజయవాడ ఆలయ సిల్క్స్ వద్ద తమ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా నిరసన కార్యక్రమముతో పాటు పట్టణములో పురవీధులలో ర్యాలీని కూడా నిర్వహించి, జరిగిన సంఘటనను ప్రజలకు తెలియజేశారు.భవిష్యత్తులో ఇటువంటి సంఘట నలు జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం గట్టి చర్యలు చేపట్టి, చేనేత కార్మికులకు చేనేత వ్యాపారస్తులకు సరి అయిన భద్రత కల్పించాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం విజయవాడలోని పోలీస్ స్టేషన్లో కూడా ఫిర్యాదు చేసిన తర్వాత, ప్రభుత్వ ముఖ్య సలహాదారులైన సజ్జల రామకృష్ణారెడ్డి కూడా వినతిపత్రాన్ని అందజేసి, చేనేత వ్యాపారస్తులకు న్యాయం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం, మంగళగిరి, గుంటూరు, చీరాల, పెడనకు సంబంధించిన చేనేత వ్యాపారస్తులు దాదాపు 100 మంది పాల్గొన్నారు.

ఖాతాదారులకు సేవలు అందించడమే లక్ష్యం

విశాలాంధ్ర-ధర్మవరం: బ్యాంకు ఖాతాదారులకు మరింత సేవలు అందించి మంచి గుర్తింపు పొందడమే మా లక్ష్యమని బ్యాంక్ ఆఫ్ బరోడా బ్రాంచ్ మేనేజర్ ఈ . బడే సాబ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం బ్యాంకు కార్యాలయంలో సిబ్బందితో 116వ బ్యాంక్ ఆఫ్ బరోడా వార్షికోత్సవ బ్యాంకు వేడుకలు జరుపుకున్నారు. తొలుత జ్యోతి ప్రజ్వలన బడే షాబ్ కావించారు. అనంతరం బడే సాబ్ మాట్లాడుతూ బ్యాంక్ ఆఫ్ బరోడా ఖాతాదారులకు అందిస్తున్న సేవలను వాటి ప్రగతి వివరాలను తెలియజేశారు. నేడు మా బ్యాంకు ఖాతాదారుల సహాయ సహకారాలతో అభివృద్ధి పథంలో నడుస్తోందని తెలిపారు. అనంతరం మండల పరిధిలోని గొట్లురు అనాధాశ్రమంలో బెడ్ షీట్లు, టవల్స్, నిత్యవసర సరుకులు, పండ్లు, పడుకునే చాపలు, బియ్యం ప్యాకెట్లు, బిస్కెట్లు, బ్రాంచ్ మేనేజర్, సిబ్బంది చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ వెంకటేష్ ,క్రెడిట్ అధికారులు హెప్సిబా, వెంకటకృష్ణ, నాగేశ్వరయ్య, దినేష్, ప్రతిమ, సుంకమ్మ, అంజలి, వెంకట్ రెడ్డి, హేమచంద్ర, నాగేశ్వరయ్య, గౌతమ్, శ్రీనివాసాచారి తదితరులు పాల్గొన్నారు.

వీఆర్ఏ సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-ముదిగుబ్బ: గ్రామ రెవెన్యూ సహాయకులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను

ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని సిపిఐ పార్టీ మండల కార్యదర్శి చల్లా శ్రీనివాసులు డిమాండ్ చేశారు. వీఆర్ఏలు దీర్ఘకాలంగా తాము ఎదుర్కొంటున్న పలు సమస్యలను తీర్చాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్త ఆందోళనలో భాగంగా ముదిగుబ్బ మండలంలోని వీఆర్ఏలు స్థానిక రెవెన్యూ కార్యాలయం ఎదుట గురువారం చేపట్టిన రెండు రోజుల దీక్షా కార్యక్రమానికి సిపిఐ మండల కార్యదర్శి చల్లా శ్రీనివాసులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీఆర్ఏలు తమ ఉద్యోగ పరంగా దీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న వారి సమస్యలను తీర్చాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలో వీఆర్ఏలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి వారికి అన్ని రాయితీలు కల్పించాలి, డిఏ తో కూడిన జీతాలు చెల్లించడమే నామినీలుగా ఉన్నవారిని శాశ్వత ఉద్యోగులుగా కొనసాగించా లని ఆయన డిమాండ్ చేశారు. కనుక తక్షణమే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వీఆర్ఏల సమస్యలను పరిష్కరించా లన్నారు. లేనిపక్షంలో విఆర్ఏల తో కలిసి సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున నిరంతర నిరసన కార్యక్రమం చేపడతామని ఈ సందర్భంగా సిపిఐ నాయకులు ప్రభుత్వానికి తెలియజేశారు.

బీసీ హాస్టల్ ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-నల్లచెరువు: మండల కేంద్రంలోని పూలుకుంట రోడ్డు

నందు ఉన్న బీసీ హాస్టల్ ని ఎంపీపీ రమణారెడ్డి తనిఖీ చేశారు. అక్కడ విద్యార్థులతో మాట్లాడి సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు ఆహారం నాణ్యతను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పేద విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని పేదరికం వారి చదువుకు ఆటంకం కలగకూడదని హాస్టల్ ఏర్పాటు చేశారనీ, వీటిని ఉపయోగించుకొని బాగా చదువుకొని మంచి భవిష్యత్తుకు బాటలు వేయాలని తెలిపారు. ఆహార నాణ్యత,సౌకర్యాలు సరిగా లేకపోతే తమను సంప్రదించాలని, హాస్టల్ సిబ్బంది ఈ విషయాలలో బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ లక్ష్మీనారాయణ, వైస్ ఎంపీపీ నారాయణస్వామి పాల్గొన్నారు.

దొంగతనం కేసులో ఇద్దరు అరెస్ట్

విశాలాంధ్ర-ధర్మవరం: ఈనెల ఏడవ తేదీ రూరల్ పరిధిలోని రావులచెరువు గ్రామంలో సాకే ఆదినారాయణ ఇంటికి దొంగలు బీగం పగలగొట్టి బీరువాలోని 80000 రూపాయల నగదు దోచుకుని వెళ్లారు. కేవలం 14 రోజుల్లో ఈ కేసును రూరల్ పోలీసులు చేదించారు. ఈ సందర్భంగా రూరల్ పోలీస్ స్టేషన్లో రూరల్ ఎస్సై ప్రదీప్ కుమార్ గురువారం విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 7న రావుల చెరువులో జరిగిన దొంగతనాన్ని సీరియస్ గా తీసుకొని, వలు బృందాలుగా వెళ్లి కేసులు చేదించడం జరిగిందని వారు తెలిపారు. బాధితుడు ఆదినారాయణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోవడం జరిగిందని, తదుపరి గురువారం ఉదయం సిబ్బందితో పాటు చిగిచెర్ల గ్రామం పోవు దారిలో గొల్లపల్లి గ్రామం క్రాస్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా పై కేసులో ముద్దాయిలు అయిన రామాంజనేయులు.. కేతిరెడ్డి కాలనీ, ధర్మవరం. మరొకరు శేషం మణికుమార్ శాంతినగర్ ధర్మవరం టౌన్ లను విచారించగా దొంగతనం కేసును ఒప్పుకోవడం జరిగిందని తెలిపారు. వీరి వద్ద నుంచి 80 వేల రూపాయల నగదు, నేరం చేయడానికి ఉపయోగించిన కారును స్వాధీనం చేసుకొని సీజ్ చేయడం జరిగిందన్నారు. ఈ కేసులో మూడవ ముద్దాయి అయినా గణేష్- గొట్లురూ గ్రామవాసినీ కూడా త్వరలో అరెస్టు చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా డిఎస్పి శ్రీనివాసులు, రూరల్ సీఐ ఆరోహణరావు ఎస్సై ప్రదీప్ కుమార్ ను, సిబ్బంది.. జాకీర్ హుస్సేన్, షాకీర్, రఘు,వీరా, జ్యోతి నాగార్జున లను అభినందించారు.

ప్రైవేటు పాఠశాలల్లో తనిఖీ చేయాలి

- 10వ తరగతిలో శత శాతం ఫలితాలు వచ్చేలా కృషి చేయాలి
- మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం అందించాలి
- జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు



విశాలాంధ్ర - పుట్టపర్తి: జిల్లాలోని అన్ని మండలాల విద్యాశాఖ అధికారులు అందరూ వారి పరిధిలో ఉన్న వివిధ ప్రవేట్ పాఠశాలలను ఖచ్చితంగా తనిఖీలు నిర్వహించి నివేదికలు నాకు అందజేయాలని జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు అధికారులను ఆదేశించారు. గురువారం పుట్టపర్తి కలెక్టరేట్ లోని స్పందన సమావేశం మందిరంలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించే మధ్యాహ్న భోజన పథకం అమలు, స్కూల్ డ్రాప్ అవుట్స్ చిల్డ్రన్స్, విద్యాకానుక, నాడు-నేడు, 10వ తరగతిలో 100 శాతం ఫలితాలు, తదితర అంశాలపైఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులు, తదితరులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి డి ఈ ఓ రంగస్వామి, ఆయా మండలాల ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సర్కార్ బడులంటే గతంలో కనీస సౌకర్యాలు ఉండేవి కాదు, తాగునీరు మరుగుదొడ్లు కూడా అందుబాటులో ఉండేవి కావు, నా చిన్నతనములో నేలపై, చెట్లకింద కూర్చొని చదువుకోవడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వం నాడు నేడు పథకానికి శ్రీ కారం చుట్టడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు కల్పించి కార్పొరేటర్ స్కూలుకు సరసన నిలబడుతున్నాయి. స్కూల్ నిర్వహణ బాధ్యతలు ఎంఈ వోలుకు అప్పగించడం జరిగిందని తెలిపారు. మడకశిర, హిందూపురం , సోమల దొడ్డి, బుక్కపట్నం, పరిగి, కదిరి, గోరంట్ల ,ముద్దుగుబ్బ, మండలాల ఎంఈఓలు పనితీరు మెరుగుపరుచుకోవాలని ఆదేశించారు, చేసే పని మీద ప్రత్యేక శ్రద్ధ పెట్టండి, నూతన సాంకేతిక పద్ధతిలో అలవాటు చేసుకోవాలి, ప్రతి స్కూల్ విద్యార్థి విద్య కానుక ద్వారా సరఫరా అయిన షూ వేసుకున్నారా లేదా ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పరిశీలించాలని తెలిపారు, మీ పిల్లలనుఎలా చూసుకుంటారో అలాగే ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను కూడా చూసుకోవాలని హెచ్చరించారు, బాలికలకు ఐరన్ మాత్రలు అందించాలని తెలిపారు, అనామిక్ తో బాధపడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆదేశించారు, ప్రతి ప్రవేటు పాఠశాలలో వివిధ ఫీజులకు సంబంధించిన ఫీజు వివరాలను నోటీసు బోర్డులో ప్రదర్శించే విధంగా ఉండాలని తెలిపారు. ప్రతిఎంఈఓ ప్రైవేటు పాఠశాలలు తనిఖీ చేసేటప్పుడు పై సూచనలు కచ్చితంగా పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ మండలాల ఎంఈఓ లు, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ మంత్రులు అనుచిత వాక్యాలు తగదు

విశాలాంధ్ర - ధర్మవరం : వైయస్సార్సీపి నాయకులు, మంత్రులు, జనసేన పార్టీ అధినేతపై అనుచిత వాక్యాలు చెప్పడం మానుకోవాలని అనవసరంగా నోటికి ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం సరైన పద్ధతి కాదని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో గురువారం వారు విలేకరులతో మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత రాష్ట్ర ప్రజల సమస్యల కొరకు ,రాష్ట్రవ్యాప్తంగా పర్యటన చేస్తూ సమస్యలు తెలుసుకుంటున్నారని అలాంటప్పుడు వారిని ఉద్దేశపూర్వకంగా,అనవసరంగా ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం మానుకోవాలని హితవు పలికారు. ముఖ్యంగా మంత్రి రోజా అసందర్భంగా హద్దు,అదుపు లేకుండా పవన్ కళ్యాణ్ పై మాట్లాడడం పద్ధతి కాదని తెలుపుతూ, తన దగ్గర ఉన్న రోజా పువ్వు చూపిస్తూ.. పనికి వచ్చే రోజా పువ్వు కాకుండా పనికిరాని పువ్వు రోజా గా మారిందని తెలిపారు. ఒక మహిళ మంత్రిగా, సభ్యంగా మాట్లాడితే బాగుంటుందని హితవు పలికారు. ఢిల్లీలో పవన్ కళ్యాణ్ దళపతి కాదని, ప్రజల సమస్యలను పరిష్కరించడానికి దళారీ గా ఉన్నారని తెలిపారు. ఇప్పటికే రాష్ట్ర ప్రజలు వైయస్సార్సీపి ప్రభుత్వం మీద విసుగు చెందారని, వచ్చే ఎన్నికల్లో జనసేన పార్టీకి ప్రజలు మద్దతు పలుకుతారని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి మార్గంలో వైయస్సార్సీపీ నాయకులు, మంత్రులు పనిచేసే బాగుంటుందని సలహా ఇచ్చారు.

రాష్ట్రస్థాయి పోటీలకు క్రీడాకారుల ఎంపిక

విశాలాంధ్ర - ధర్మవరం : తూర్పుగోదావరి జిల్లా రామచంద్రపురం

పట్టణంలో జరిగే ఎనిమిదవ ఏపీ రాష్ట్ర సబ్ జూనియర్ ఇంటర్ డిస్టిక్ బాస్కెట్బాల్ ఛాంపియన్షిప్ పోటీలకు గాను బాస్కెట్బాల్ పోటీలకు ధర్మవరం క్రీడాకారులు ఎంపిక కావడం జరిగిందని అసోసియేషన్ అధ్యక్షుడు మేడాపురం రామిరెడ్డి, ఆర్గనైజింగ్ కార్యదర్శి శెట్టిపి జయచంద్రారెడ్డి,కార్యదర్శి వాయల్పాడు హిదాయతుల్ల,కోచ్ సంజయ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 21 నుండి 23వ తేదీ వరకు తూర్పుగోదావరి జిల్లాలో ఈ పోటీలు నిర్వహిస్తున్నారని, అనంతపురం జిల్లా జట్టు నందు ధర్మవరం పట్టణ బాలికలు నిక్యా,కేజీయ వారు స్థానం సంపాదించుకోవడం జరిగిందన్నారు. వీరు ఈనెల 17వ తేదీన అనంతపురం జిల్లాలో ఇండోర్ స్టేడియంలో జరిగిన గవర్నమెంట్ లో ప్రతిభ చూపించి ఎంపిక కావడం జరిగిందన్నారు. తదుపరి రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం పట్ల మేడాపురం రామిరెడ్డి, జయ చంద్రారెడ్డి, హి దాయతుల్ల,కోచ సంజయ్ అభినందన శుభాకాంక్షలుతో హర్షం వ్యక్తం చేశారు.

పేద కుటుంబానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని వైయస్సార్ కాలనీలో గల తల్లి పద్మావతి కొడుకు కలిసి జీవనం కొనసాగించేవారు. కొడుకుకు మగ్గం సరిగ్గా జరగకపోవడంతో, ఏ పని దొరకక ఇంట్లోనే ఉండేవారు. తల్లికి వచ్చే పెన్షన్ 300 రూపాయలలో 1500 రూపాయలు బాడిగకు, మరో 1500 ఇంటికి తిండి మందులకు వాడుకునేవారు. సమాచారాన్ని స్థానిక ప్రజలు తారక్ చేయుట ట్రస్టుకు అందజేయడంతో, తారక్ చేయూత ట్రస్ట్ వ్యవస్థాపకుడు రామాంజి తన సభ్యులతో కలిసి బుధవారం రాత్రి నిత్యావసర సరుకులతో (మూడు నెలలకు సరిపడు) పాటు మందులు కూడా పంపిణీ చేశారు. ముమ్ముందు కూడా మీ కుటుంబానికి అండగా ఉంటామని ట్రస్ట్ వారు తెలియజేశారు. ఈ సహాయం చేసిన ట్రస్ట్ వారికి ఆ కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతం అవుతూ కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు వెంకటేష్, నవకుమార్, రమేష్, ముత్యాలు, తుకారాం, వేణు పాల్గొన్నారు.

గంజాయి స్వాధీనం...నిందితుల అరెస్ట్

విశాలాంధ్ర-గోరంట్ల: శ్రీ సత్య సాయి జిల్లా ఎస్ పి సారి ఆదేశాల

మేరకు, పెనుకొండ డి ఎస్ పి,జి. హుస్సేన్ పీరా ఆధ్వర్యములో గోరంట్ల పోలీసు స్టేషన్ పరిదిలో అక్రమంగా గంజాయి అమ్ముతు న్నారనే సమాచారము మేరకు 20-07-2023 తేదీన గోరంట్ల మండలం పాలసముద్రం క్రాస్ వద్ద మాధవ్ కుమార్ ఏ బిషల్ (19),తండ్రి లేట్ రాధా రామ్, స్వగ్రామం వార్డు నంబరు-14, ఖరహియా గ్రామము, మాల్ ఘడ్ పోస్ట్, సమస్తిపుర జిల్లా, బిహార్ రాష్ట్రం, ప్రస్తుతం పాలసముద్రం గ్రామము గోరంట్ల మండలం. గౌతమ్ కుమార్, వయసు 21 సం.లు, తండ్రి శివనాథ్ యాదవ్, 4వవార్డు, గాయత్రి పబ్లిక్ స్కూల్, మద్దైపుర గ్రామము, కుందల్ పోస్ట్ సమస్తిపూర్ జిల్లా బిహార్ రాష్ట్రం, ప్రస్తుతం పాలసముద్రం గ్రామము గోరంట్ల మండలం. రామ్ ప్రీత్ దాస్, వయసు(26) తండ్రి టక్కో దాస్, 02వవార్డు, మాల్ ఘట్ గ్రామము, మొర్వర పోస్ట్, సమస్తిపూర్ జిల్లా, బిహార్ రాష్ట్రం, ప్రస్తుతం పాలసముద్రం గ్రామము గోరంట్ల మండలం,ప్రకాష్ శర్మ,(29), తల్లి పవిత్రా శర్మా, (తండ్రి లేట్ ప్రేమ్ ప్రసాద్ శర్మ),టాప్ లైన్, బగ్రకోట్ టీ-గార్డెన్, బగ్రకోటే, జల్పైగురి, వెస్ట్ బెంగాల్ రాష్ట్రం,ప్రస్తుతం పెనుకొండ టౌను. మహమ్మద్ ఇలియాజ్ , వయసు 26 సం.లు, తండ్రి చాంద్ బాష, ఆర్ టి సి బస్ స్టాండ్ దగ్గర, పెనుకొండ టౌను. మనిష్ కుమార్ ఏ చోట భీమ్ తండ్రి రమేశ్ మాత్రో, నది దగ్గర, మద్దైపూర్ గ్రామము, సమస్తి పూర్ జిల్లా,బిహార్ రాష్ట్రం మాధవ్ కుమార్ మరియు గౌతమ్ కుమార్ ఇద్దరు బీహారు రాష్ట్రము నుండి గోరంట్ల మండలం పాలసముద్రం క్రాస్ వద్ద గల ఫైన్ టూల్స్ కంపెనీలో పనిచేస్తూ, వారి స్నేహితుడు అయిన మనిష్ కుమార్ ఏ చోట భీమ్ బిహార్ రాష్ట్రం ద్వారా,గంజాయిని బెంగళూరు వరకు తెప్పించుకుని, మాధవ్ కుమార్ బెంగళూరుకు వెళ్ళి సదరు గంజాయిని పాలసముద్రంగ్రామానికి తెచ్చి, పాలసముద్రం క్రాస్ లో హెూటల్ నందు పనిచెయు బిహార్ రాష్ట్రానికి చెందిన రామ్ ప్రీత్ దాస్ ద్వారా వెస్ట్ బెంగాల్ రాష్ట్రానికి చెందిన, ప్రకాష్ శర్మా పెనుకొండలో హెూటల్ నందు పనిచెయు అతనికి మరియు పెనుకొండ గ్రామనివాసి మహమ్మద్ ఇల్లియజ్ లకు అమ్మి, మిగిలిన గంజాయి, వారి వద్ద కలిగి వుండగా పాలసముద్రం క్రాస్స్ వద్ద 1 నుండి 5 వరకు గల వ్యక్తులు గంజాయితోపాటు వుండగా, అరెస్టు చేసి వారివద్ద నుండి 825 గ్రాముల గంజాయిని స్వాదినపరచుకోవడమనైనది. వారిని రిమాండు నిమిత్తము రాజశ్రీ పెనుకొండ జె ఎఫ్ సి ఎం, కోర్టు వారి వద్ద హాజరు పరిచినట్లు తెలిపారు.